94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21


త్వరలో మీముందుకు రానున్న
'ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల కాంటాక్ట్ బుక్‌లెట్'
రాజధాని వార్తలు ప్రత్యేక సంచిక ఫోన్ : 9440662699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

కేవలం 1000 రూపాయలకే

విజయవాడ బందర్ రోడ్డులో ఆధునిక సౌకర్యాలతో ఏసి మీటింగ్ హాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం 1000 రూపాయలకే ఇందులో 60 మందితో సమావేశాలు జరుపుకోవచ్చును. ఫోన్: 94406 62699

అమరావతి సంపుటి : 4 సంచిక : 47, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక ఆగస్టు సోమవారం 26 - ఆదివారం 1 సెప్టెంబర్, 2019
Amaravati Volume : 4 Issue : 47, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 26 - Sunday 1 August, 2019

వివరాలు2లో...

రాజధానికి వ్యతిరేకం కాదు

వివరాలు3లో...


పేదింటి కల.. సాకారం

వివరాలు4లో...

ఫార్మా కనెక్ట్

వివరాలు4లో...

మఠం భూములు స్వాహా

## తుళ్లూరు మాత్రమే రాజధాని కాదు

**మంగళగిరి, తాడేపల్లి కూడా అందులో భాగమే: ఆళ్ల**

**రాజధాని వార్తలు, మంగళగిరి టౌన్ :** రాజధాని అంటే ఒక్క తుళ్లూరు ప్రాంతానికే పరిమితం కాదు... మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలు కూడా రాజధానిలో భాగమేనని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళగిరిలో విలేకరులతో మాట్లాడారు. రాజధాని ముసుగులో



మాజీ సీఎం చంద్రబాబు, టీడీపీ నేతలు చేసిన అవినీతిని వెలికితీసి ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి బొత్స వ్యాఖ్యలను వక్రీకరించి రాజధాని మార్పుపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ప్రపంచస్థాయి రాజధాని పేరుతో చంద్రబాబు లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీలు సైతం రాష్ట్ర ప్రజలే చెల్లించాల్సిన సందర్భంగా కౌలు చెల్లింపునకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. అంతమాత్రాన రాజధాని మార్పు అంటూ లేనిపోని అపోహలు సృష్టించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ కానీ, మంత్రులు కానీ రాజధాని మార్పుపై ఎలాంటి ప్రకటనా చేయలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు

**రాజధాని వార్తలు, అమరావతి :** షెడ్యూల్డ్ కులాల వారికి మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ కార్పొరేషన్', 'ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ కార్పొరేషన్', 'ఆంధ్రప్రదేశ్ రెల్లి మరియు ఇతరుల సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికలకు ముందు పలువురు షెడ్యూల్డ్ కులాల వారు చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించి కులాల వారీగా ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# అమరావతి రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి బొత్స సత్యనారాయణ

**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్ర ప్రదేశ్‌లో రాజధాని నిర్మాణంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఏపి ప్రజలతో పాటు రాజధాని నిర్మాణంకోసం భూములు ఇచ్చిన రైతుల మోహాల్లో మాత్రం తెలియని ఆందోళన కనిపిస్తోంది. రాజధాని అమరావతిలో ఉంటుందా లేక తరలించనున్నారా అనే చర్చ చాలా వాడివేడిగా జరుగుతున్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంత రైతులు మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి వివరణ అడిగారని స్థానిక రైతు జొన్నలగడ్డ కిషోర్ తెలిపారు. **రాజధాని నిర్మాణం కోసం రైతులకు ఇవ్వలసిన కౌలును సెప్టెంబర్ మొదటి వారంలో వేస్తామని మంత్రి భరోసా ఇచ్చారని తెలిపారు.** వివిధ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని కొన్ని 75 శాతం పూర్తి అయ్యాయని, వాటిని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మిగితా ప్రాజెక్టులు ప్రజాప్రతినిధులతో చర్చించి, అన్ని కోణాలలో ఆలోచించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన విధాన ప్రకటన చేయనున్నారని మంత్రి తమతో చెప్పారని కిషోర్ తెలిపారు. అంతే కాకుండా అమరావతి రాజధాని 5 కోట్లల ప్రజలదేనని కేవలం స్థానిక రైతులదే కాదన్నారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తామని రాజధాని ప్రదేశం మారుస్థామని అనలేదని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన ప్రాజెక్టులకు ఎక్కువగా ఖర్చువుతుందని సుమారు 5 వందల కోట్ల ప్రాజెక్టుకు 1000 కోట్లగా చూపించి దాదాపు 30 శాతం వరకు అవినీతి జరిగిందని కిషోర్ తెలిపారు. ఇప్పటికే రాజధాని విషయంలో ఒక కమిటి రిపోర్ట్ రావలసి ఉందని ఈ నెలఖారుకు సబ్ కమిటీ రిపోర్ట్ ప్రభుత్వానికి అందించనుందని తెలిపారు. ఈ రిపోర్ట్‌పై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆయన ఆశయాలను నమ్మి ఆయనని గెలిపించామని ముఖ్యంగా రాజధాని నియోజకవర్గం తాడికొండలో వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా ఉండవల్లి శ్రీదేవిని గెలిపించుకున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో అనవసరమైన అపోహలు, హడావుడి టీడీపీ నాయకులు చెస్తున్నారని, ప్రజలు దీని నమ్మేపరిస్థితిలో లేరని కిషోర్ తెలిపారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా జగన్ మోహన్ రెడ్డి పాలన ఉంటుందన్నారు. ప్రజలను మబ్య పెట్టకుండా, ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు



ఇబ్బంది పెట్టకుండా వైయస్సార్‌సీపీ పాలన ఉంటుందని మంత్రి తెలిపారన్నారు. అయితే టీడీపీ అనుచరగణం, వ్యాపారస్థులు, రియల్ట్‌లు స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, కూలీలను ప్రలోభపెట్టి రాజధాని అమరావతి ప్రాంతం విషయంలో అలజడి చెస్తున్నారని కిరణ్ తెలిపారు. దీని వల్ల రాజకీయ లబ్ధి పొందవచ్చనే ఆకాంక్ష టీడీపీలో ఉందని కిరణ్ తెలిపారు. దీనికి మెమెవరము భయపడట్లేదు. ముఖ్యమంత్రి రాజధాని ప్రాంతంలోనే నివాసం ఏర్పరచుకుని అమరావతి రాజధాని ప్రాంతంగా పరిపాలన



జొన్నలగడ్డ కిషోర్, వెలగపూడి

కొనసాగిస్తున్నారని దీనిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కిరణ్ తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి రాజధాని రైతు సమస్యలను వివరిస్తామని తెలిపారు. ఇక ఏపీ రాజధాని అమరావతిలో టీడీపీ అధినేత చంద్రబాబు భారీ గోల్ మాల్ చేసినట్టు ఆరోపణలున్నాయి. ల్యాండ్ పుల్లింగ్ అక్రమాలు సహా ఏ రైతు నుంచి ఎంత భూమి తీసుకున్నారు? స్వఛ్ఛందంగా ఇచ్చారా? లాక్కున్నారా? ఏ ప్రైవేటు సంస్థలకు ఎంత కేటాయించారు అన్న విషయంపై సీఎం జగన్ అమరావతి సీఆర్డీఏ కమిషనర్ ను నివేదిక కోరారు. ఈ నివేదిక వచ్చాక ముఖ్యమంత్రి తదుపరి కార్యచరణ నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు.

# నేడు ఢిల్లీ వెళ్లనున్న సీఎం జగన్



**కేంద్ర హోం శాఖ సమావేశానికి హాజరు**

**రాజధాని వార్తలు, అమరావతి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఉదయం ఢిల్లీ వెళ్లనున్నారు. నక్సలిజంపై కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరవుతారు. ఉదయం 7:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ చేరుకుంటారు. సీఎం జగన్ ఉదయం 11 గంటలకు కేంద్ర హోంశాఖ నిర్వహించే సమావేశానికి హాజరవుతారు.



ప్రపంచ చాంపియన్‌షిప్ విజేతగా పీవీ సింధు

- మిగతా 3 లో

# బాధ్యులపై చర్యలు తీసుకొంటాం: సీఎస్

**రాజధాని వార్తలు, తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అలాగే



ఆర్టీసీ బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం గురించి ఆయన ఈ సందర్భంగా ఆరా తీశారు. ఈ విషయంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నివేదిక అందచేస్తామని తెలిపారు. దేవాదాయ శాఖకు చెందిన

- మిగతా 2 లో

# ఎస్ఆర్ఎంలో మెగా రక్తదాన శిబిరం

**● సహకారం అందిస్తోన్న గుంటూరు రెడ్‌క్రాస్**

**రాజధాని వార్తలు, అమరావతి :** ఈ నెల 24న ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ టీఆర్ పారివేందర్ జన్మదినమైన ఆగష్టు24వ తేదీని 'యూనివర్సిటీ ఫౌండర్స్ డే' గా యాజమాన్యం



ప్రకటించింది. ఈ రోజున విరివిగా ప్రజా సంక్షేమ, సామాజిక ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మెగా రక్తదాన శిబిరం జరిపింది. గుంటూరు రెడ్‌క్రాస్



సొసైటీ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 24న ఉదమం 9.30 గంటలకు వర్సిటీ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు ప్రారంభించారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు రక్తదాన



కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంగళగిరి పట్టణ దశ మారేనా..??

**రాజధాని వార్తలు, మంగళగిరి :** అమరావతిని రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో గత ఐదేళు ల్లగా మంగళగిరి పట్టణ స్వరూపం మారుతోందన్న ఆశపడిన వారందరికీ నిరాశే మిగిలింది. వాస్తవానికి అమరావతి ముఖద్వారం గా మంగళగిరి పట్టణాన్ని భావించాలి. కానీ తుళ్లూరు ప్రాంతం మీద చూపిన శ్రద్ధ గత ఐదేళ్లుగా మంగళగిరి మీద చూపలేదు. మునిసిపల్ పట్టణంగా మారి నాలుగు దశాబ్దాలైంది

కానీ ఈరోజు వరకు కూడా ఈ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ లేదు. సరైన రోడ్లు లేవు . కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లు వేసిన ఏడాది కే అధ్వానంగా తయారు కావడం ఇక్కడి ప్రత్యేకత. పట్టణంలో ఆక్రమణలు పెరిగి పోయాయి. తొలగించే ధైర్యం ఎవరికీ లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది.



కూరగాయల మార్కెట్, మాంసం విక్రయ శాలలు లేవు. రాజధాని పరిధిలో ఉన్నప్పటికీ ఆ స్థాయి కానీ, శ్రద్ధ గానీ కనపడవు. ఇంటి పన్నులు, ఇళ్ల అద్దెలు మాత్రం భారీగా పెరిగాయి.

ఈ నియోజక వర్గం పుణ్య క్షేత్రంగా, చేనేత కేంద్రంగా ఉన్నప్పటికీ ఇక్కడి రైల్వే స్టేషన్ లో అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగవు. ఇక్కడి బస్ స్టేషన్ లో అన్ని బస్సులు ఆగవు. ఏజెన్సీ ప్రాంతంలో మాదిరిగా ఆటోలదే రాజ్యం. ఎంతో చరిత్ర



కలిగిన మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి దయనీయ స్థితిలో ఉంది. ఎప్పుడో 25 ఏళ్ల కిందట వైద్య ఆరోగ్య శాఖ నుంచి తొలగించి విజయవాడ ప్రాంతీయ ఆసుపత్రుల కింద కు మార్చారు. అదే శాపమై నేటికీ అభివృద్ధికి నోచుకోక త్రిశంకు స్వర్గంలో వేలాడుతోంది. తాజాగా ఎమ్మెల్యేగా ఆర్.కె. రెండోసారి గెలిచారు. రాష్ట్ర బడ్జెట్ లో మంగళగిరి అభివృద్ధి కి 50 కోట్ల రూపాయల ను కేటాయించగా, ఆ నిధులతో నైనా మంగళగిరిని కాస్తంత అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

## జీవో 425ను వక్ఫ్ భూములకు కూడా అమలు చేయాలి

**రాజధాని వార్తలు, ఐలాపురం :** ఐలాపురం హోటల్ నందు అన్ని మైనార్టీ సంఘాలు కలిసి హజరత్ మహమ్మద్ అల్తాఫ్ అలీ రాజా ఆధ్వర్యంలో 425 426 జీవో వక్ఫ్ బోర్డు భూములు కూడా వర్తింపజేయాలని విలేకరుల




సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ జీవోల వలన ముస్లిం మైనార్టీలకు సంబంధించిన వక్ఫ్ భూములు, కాజీ మాన్యం, మసీదుకు సంబంధించిన ఆస్తులు ఇతర మతస్తుల వారు అనుభవించ కుండా కేవలం ముస్లింలు మాత్రమే వీటిని అనుభవించే విధంగా ఈ జీవోల కా సారాంశం కాబట్టి ఈ నూతన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ముస్లింల వక్ఫ్ ఆస్తులు కాజీ మాన్యాలు, మసీదులు, దర్గాలు ఆస్తులు పరిరక్షించటం కొరకు ఆక్రమణకు గురైన ఒక ఆస్తులను ప్రభుత్వమే చొరవ తీసుకొని వాటిని పరిరక్షించడానికి కొత్త చట్టాలను తీసుకు రావాలని ఈ రాష్ట్రంలోని ముస్లిం సంఘాలు డిమాండ్ చేశాయి. విలేకరుల సమావేశంలో ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముక్తార్ అలీ, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆంధ్ర ప్రదేశ్ కార్యదర్శి రజ్వి పాల్గొన్నారు.





## ఛాయా చిత్ర ప్రదర్శన

**రాజధాని వార్తలు, విజయవాడ :** విశ్రాంతి ఐఎఎస్ అధికారి ఎస్ భగవన్ దాస్ శత జయంతి సందర్భంగా ఫోటోజనిక్ ఆర్ట్స్ సర్కిల్ అధ్వర్యంలో విజయవాడలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ అమరావతిలో భగవన్ దాస్ తిసిన ఛాయా చిత్రాల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన అజయ కల్లం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ భగవన్ దాస్ ఆ రోజుల్లో ఉన్న సాంకేతికతో సమాజానికి స్ఫూర్తి కలిగించేలా, ఆలోచించేలా ఛాయాచిత్రాలు తీశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ సెంటర్ సిఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, ప్రముఖ డాక్టర్ రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజధాని వార్తలు కలం

## ఆందోళనలో రాజధాని రైతులు

పాలకుల ప్రాజెక్టులు, ప్రణాళికల వల్ల ప్రజలకు మేలు జరగాలి కాని వారికి నష్టం కల్గించకూడదు. ముఖ్యంగా రాజధాని అమరావతి ప్రాంత రైతులు గత టీడీపీ ప్రభుత్వ ఆకర్షణీయమైన ప్రణాళికలతోను లేక మసిపూసి మారేడు కాయచేసో, లేక కొంత మంది బడా బాబులు కొనుగోళ్లు చేసో దాదాపు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణం పేరిట భూ సమీకరణల ద్వారా తీసుకున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం మూడు సంవత్సరాలలో రైతులకు ఇంటి, వ్యాపార ప్లాట్లు ఇచ్చి వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. అంటే ప్లాట్లకు కావలసిన మౌలిక సదుపాయాలైన నీరు, కరెంట్, రోడ్డు, డ్రైనేజీ, ఇంటర్‌నెట్ లను కల్పిస్తామన్నారు. ఆనాటి మాటలను రైతులు నమ్మి తమ పొలాలను ప్రభుత్వానికి ఇచ్చారు. కానీ గత ప్రభుత్వం పేపర్‌పై రైతులకు ప్లాట్లు కేటాయించింది. కాని మౌలిక సదుపాయాలను కల్పించలేదు. కొంత మేరకు ప్రధాన రోడ్డును నిర్మించారు. అలాగే క్రాస్‌రోడ్డులు వేయలేదు.దాంతో రైతులు తమ ప్లాట్లకు వెళ్లే దారి లేదు. కనీసం రోడ్డైనా వేసి ఉంటే రైతులు తమ ప్లాట్లను తామే అభివృద్ధి పరచుకునే వారమని పలువురు వాపోతున్నారు. అంతేకాకుండా మూడు పంటలు పండిన భూములను గత ప్రభుత్వానికి ఎందుకిచ్చామా అని తమలోతామే భాధపడుతున్నారు. అయితే చాలా తక్కువ మంది రైతులు తమ పొలాలను రాజధాని భూ సమీకరణలో ఇవ్వలేదు. వారు ప్రస్తుతం వాటిని సాగు చేసుకుంటున్నారు. భూములిచ్చిన రైతులకు, గత ప్రభుత్వం ప్రకటించిన కౌలును ఇటీవల అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో అని వేచి ఉన్నారు. అత్యంత సారవంతమైన భూములకు ఎకరానికి రూ.50 వేలు, తక్కువ పంటలు పండే పొలాలకు రూ. 30 వేలు సంవత్సరానికి ఇవ్వవలసి ఉంది. దీంతో పాటు ప్రతి సంవత్సరం 5 శాతం కలిపి ఇవ్వవలసి ఉంది. దీనిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని రైతులు వేచి ఉన్నారు. కొంత మంది రైతులైతే తమ భూములను వెనక్కు ఇచ్చేయాలని కోరుకుంటున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అప్పటి ప్రతిపక్షనేత జగన్ మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక రాజధాని రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తానన్న విషయం రైతులకు గుర్తుంది. ఏదిఏమైనా రాజధాని నిర్మాణ విషయంలో ఒక స్పష్టమైన విధాన ప్రకటన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తారని రైతులు, వ్యాపారస్థులు వేచి ఉన్నారు. అలాగే ఇప్పటి వరకు రాజధానిలో ఎస్ఆర్ఎం, విఐటి యూనివర్శిటీలు స్థాపించారు. వాటిలో స్థానికులకు ఉద్యోగాలు ఇప్పించవలసిందిగా రాజధాని వాసులు కోరుకుంటున్నారు. వ్యాపారస్తులు అమరావతిలో భూములు కొనుక్కుని, వ్యాపార స్థలాలను పొందిన అనేక మంది చిన్న, పెద్ద వ్యాపారస్థులు తమకు కూడా స్పష్టత ఇవ్వాలని కోరుకుంటున్నారు. గత రెండు నెలల నుండి రాజధానిలో అనేక పనులు ఆగిపోవటం తెలిసిందే. దీంతో వ్యాపారాల కొరకు పొందిన స్థలాల రేట్లు రోజు రోజుకూ పడిపోవడంతో వారు కూడా ఆందోళనతో ఉన్నారు. సబ్‌కమిటీ రిపోర్టు త్వరగా రాగానే అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ముందడుగు పండుతుందని ఆశతో ఉన్నారు. ఏదిఏమైనా గత టీడీపీ ప్రభుత్వం చెప్పింది చేసినట్లయితే ఈ రోజు రాజధాని అమరావతి లో రోడ్లు ఉండేవి. రైతులు తమ ప్లాట్లను తామే అభివృద్ధి చేసుకుంటానికి అవకాశం ఉండేది.

ఆధునిక దేశాలయినా అమెరికా, కెనడాలో లాగా మన పాలకులు 'చెప్పింది చేసే లాగా' పటిష్ట చట్టాలు చేసి అమలు చేస్తే అభివృద్ధి ఫలాలు అందరికి అందే అవకాశం ఉంది.

# ఆధార్.. బేజార్!

- ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు
- ప్రభుత్వ కార్యాలయాల్లో యంత్రాల కొరత
- బ్యాంకులు, పోస్టాఫీసుల్లో అవకాశమున్నా సేవలందించని వైనం

**ప్రభుత్వ పథకాలను పొందడానికి, ఉద్యోగాలకు, స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశాలకు వెళ్లడానికి పాస్‌పోర్టులు.. ఇలా సేవలకు ఆధార్‌కార్డే ఆధారంగా మారింది. జిల్లాలో గతంలో చేసిన ప్రజాసాధికార సర్వేలో ఆధార్ అప్‌డేట్ చేయకపోవడం వల్ల సమస్యలు పుట్టుకొచ్చాయి. ప్రస్తుతం రేషన్‌కార్డు పొందా లన్నా, మార్చుకోవాలన్నా, రేషన్ సరుకులు పొందాలన్నా ఆధార్ అనుసంధానం తప్పనిసరి అయ్యింది. ప్రజలు తమ కుటుంబంలోని సభ్యుల ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవడానికి వారం రోజులుగా ముప్పుతిప్పలు పడుతున్నారు. ఆధార్ అనుమతి ఉన్న మీ-సేవ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు తిండితిప్పలు మాని బారులు తీరుతున్నారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది.**

**రాజధాని వార్తలు, చిత్తూరు :** ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోంది. నవరత్నాల నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను తెరపైకి తెచ్చారు. ఆ పథకాలు దక్కాలంటే ప్రజాసాధికార సర్వే చేయించుకోవాల్సిందే. గత సర్కారు చేసిన ప్రజాసాధికార సర్వేలో జరిగిన లోపాల వల్ల ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పట్లో ఇంటింటికి వెళ్లి సర్వే చేసిన బృందం నిర్లక్ష్యంగా ప్రజాసాధికార సర్వే చేయడం వల్ల చాలామంది పేర్లు అప్‌డేట్ కాలేదు. ప్రభుత్వ పథకాలను పొందాలంటే ముఖ్యంగా రేషన్‌కార్డు ఉండి తీరాల్సిందే. ఆ రేషన్‌కార్డు ఆధార్‌తో అనుసంధానం కాకపోతే ప్రభుత్వ పథకాలకు అనర్హలవుతారు. దీంతో జిల్లాలోని ప్రజలు తమ పేర్లను అనుసంధానం చేసుకోవడానికి ఆధార్ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు.

**జిల్లా యంత్రాంగం ఫెయిల్**

ఆధార్ అనుసంధానం చేసుకోవాలంటే అనుమతి ఉన్న మీ సేవ కేంద్రాలు, బ్యాంకులు, పోస్టాఫీసులకెళ్లి సేవలు పొందవచ్చు. అయితే జిల్లాలో అలాంటి పరిస్థితులు కనబడడం లేదు. బ్యాంకుల్లో, పోస్టాఫీసుల్లో ప్రజలకు ఆధార్ అనుసంధాన సేవలు అందించకపోవడంతో ప్రజలు మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నిత్యం ఆధార్ సేవలు అందించాలని నిబంధనలు చెబుతున్నాయి. వారు పట్టించుకోకపోవడం వల్ల జిల్లాలో ఆధార్



అనుసంధాన ప్రక్రియ సమస్య రోజురోజుకు తీవ్రతరమవుతోంది. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టడంలో విఫలమైందని ఆరోపణలున్నాయి. బ్యాంకు, పోస్టాఫీసు, మీసేవ, ఆధార్ కేంద్రాల ప్రతినిధులతో జిల్లా ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించి ప్రత్యామ్నాయ చర్యలు చేయాల్సి ఉన్నా, అలా చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**ప్రభుత్వ కార్యాలయాల్లో పరికరాలు నిల్**

ఆధార్ అనుసంధానం కోసం జిల్లాలోని తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలకు, రేషన్ షాపులకు ప్రజలు వెళుతున్నారు. అయితే అక్కడ ఆధార్ అనుసంధానానికి తగిన పరికరాలు లేకపోవడంతో ప్రజలను మీసేవ కేంద్రాలకు వెళ్లండని పంపేస్తున్నారు. సర్వర్ స్లో, చిన్నపిల్లలకు, వృద్ధులకు వేలిముద్రలు పడకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఆ సమస్యకు ప్రత్యామ్నాయ సేవలు అందించాలంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ఐరిష్ యంత్రాలు తప్పనిసరి. జిల్లాలోని తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో ఐరిష్ యంత్రాలు లేకపోవడం ఇబ్బందికరంగా మారుతోంది. రేషన్‌షాపుల్లో ఐరిష్ యంత్రాలున్నా అవి పనిచేయడం లేదు.

**అవగాహన లోపంతో అవస్థలు**

ఆధార్ అనుసంధానం చేసుకోవాలంటే ప్రభుత్వ, మీసేవ కేంద్రాలే కాదు.. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో కూడా సంప్రదించవచ్చు. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో వారు నానా అవస్థలు పడుతున్నారు. తిరుపతి అర్బన్ పరిధిలో తిరుపతి నార్త్ చీఫ్ పోస్ట్‌మాస్టర్, ఎస్వీ యూనివర్శిటీ వద్ద ఉన్న చీఫ్ పోస్టుమాస్టర్, తిరుపతి హెడ్ పోస్టాఫీసు, తిరుపతిలోని ఎన్‌సీపీ కాలనీలో ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ ఈఎస్‌డీ, ఎస్వీ యూనివర్శిటీ రోడ్డులో డైరెక్టరేట్ ఆఫ్ ఈఎస్‌డీ, బైరాగ పట్టెడలో ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ ఈఎస్‌డీ, బాలాజీ కాలనీలోని ఆంధ్రాబ్యాంకు, శ్రీదేవి కాంప్లెక్స్ వద్దనున్న ఆంధ్రాబ్యాంకు, ఖాదీ కాలనీలోని ఆంధ్రాబ్యాంకు తదితర చోట్ల ఆధార్ అనుసంధాన సేవలు పొందవచ్చు.

# వలసల ప్రపంచం

**2018లో ప్రపంచవ్యాప్తంగా 7 కోట్ల మంది వలస**
**70 ఏళ్లలో ఇదే అత్యధికం**

యుద్ధం, ఘర్షణ, హింస.. వివిధ కారణాలతో గతేడాది ప్రపంచవ్యాప్తంగా 7 కోట్ల మందికిపైగా ప్రజలు వలస పోయారని ఐక్యరాజ్య సమితి తెలిపింది. 70 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధికం అని శరణార్థుల సంరక్షణ కోసం ఏర్పాటైన ఐక్యరాజ్య సమితి శరణార్థుల సంస్థ యు.ఎన్.హెచ్.సి.ఆర్ సంస్థ పేర్కొంది.యుఎన్‌హెచ్‌సీఆర్ వార్షిక నివేదిక ప్రకారం, 2017 సంవత్సరం కంటే 23 లక్షల మంది ఎక్కువగా వలసపోయారు. 20 ఏళ్ల కిందటి పరిస్థితుల కంటే ప్రస్తుతం వలసపోయినవారి సంఖ్య రెట్టింపు. ప్రస్తుత గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రోజుకు 37వేల మంది కొత్తగా వలస పోతున్నారు.యుద్ధం, హింస, నుంచి ప్రాణ రక్షణ కోసం వలస పోతున్న ప్రజల సంఖ్య భవిష్యత్తులో ఇంకా పెరగొచ్చని ప్రస్తుత గణాంకాలు చూస్తే అర్థమవుతోంది" అని 'ఐక్యరాజ్య సమితి హై కమిషనర్ ఫర్ రెఫ్యుజీస్'(యున్‌హెచ్‌సీఆర్) ఫిలిప్పో గ్రాన్డి అన్నారు.

వలసలపై మాట్లాడుతూ.. "శరణార్థులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినపుడు, వారికి ఆశ్రయం కల్పించిన ప్రాంత ప్రజలు శరణార్థుల పట్ల చూపుతున్న ఔదార్యంను మనం చూస్తున్నాం" అని ఆయన అన్నారు.పెరుగుతోన్న ప్రపంచ జనాభాతోపాటు, వలస పోతున్న శరణార్థుల జనాభా కూడా పెరుగుతోంది. 1951 నుంచి వలస పోయిన శరణార్థుల జనాభాను గమనిస్తే, 1992లో ప్రతి వెయ్యిమందిలో శరణార్థులు, వలస పోయినవారి సంఖ్య 3.7గా నమోదైంది. 2017 వరకు ఇదే అత్యధికం. కానీ 2018లో ఇందుకు రెట్టింపు కంటే ఎక్కువగా ప్రతి వెయ్యిమందిలో 9.3 మంది వలస పోయారు.వెనెజ్వెలా సంక్షోభం కారణంగా వలస పోయినవారి సంఖ్య, 2018 గణాంకాలపై ప్రభావం చూపింది. వెనెజ్వెలా నుంచి వలసపోయిన వారికి ఆశ్రయం కల్పించిన దేశాల గణాంకాల ఆధారంగా, మొత్తం 40లక్షల మంది వెనెజ్వెలాను వీడారు. ఇది ప్రపంచంలో ఈమధ్య జరిగిన అతిపెద్ద వలసల సంక్షోభం.

**ఐక్యరాజ్య సమితి వార్షిక నివేదిక**

ఈ వలసలను మూడు వర్గాలుగా విభజించింది.అందులో మొదటి రకం యుద్ధం, ఘర్షణల కారణంగా బలవంతంగా దేశం వదిలి వలసపోయినవారు. 2018లో ప్రపంచవ్యాప్తంగా శరణార్థుల సంఖ్య 2.5 కోట్లకు చేరింది. 2017 కంటే 5లక్షల మంది ఎక్కువ! వీరిలో 50 లక్షలమందికిపైగా పాలస్తీనా శరణార్థులు ఉన్నారు.స్వదేశం వీడి, అంతర్జాతీయ రక్షణ కోసం విదేశాలకు వెళ్లినవారు రెండో రకం. వీరు ఆశ్రయం పొందిన దేశాలు, వీరికింకా శరణార్థి హోదా ఇచ్చివుండవు. ఇలాంటి వలసలు ప్రపంచవ్యాప్తంగా 35 లక్షలు నమోదయ్యాయి.ఇక మూడవ వర్గం వలసలు అంతర్జాతీయ నిర్వాసితుల వలసలు. వీరు స్వదేశంలోనే వలస పోయుంటారు. వీరి సంఖ్య 4.1 కోట్లు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల్లో మూడులో రెండో వంతుకు పైగా వలసలు సిరియా, ఆఫ్ఘనిస్తాన్, దక్షిణ సూడాన్, మయన్మార్, సోమాలియా దేశాల్లోనే జరిగాయి. ఈ దేశాల్లో 60.7 లక్షల వలసలతో సిరియా అగ్రస్థానంలో ఉంటే, ఆ తర్వాతి స్థానంలో 20.7లక్షల వలసలతో అఫ్ఘనిస్తాన్ నిలిచింది.2018లో 92,400 మందికి మాత్రమే పునరావాసం కల్పించారు. ప్రపంచవ్యాప్తంగా బలవంతంగా నిర్వాసితులైనవారి జనాభా 2009లో 4.3 కోట్లు ఉంటే, ప్రస్తుతం వారి జనభా గణనీయంగా పెరిగింది. సిరియా యుద్ధం కారణంగా 2012-2015 సంవత్సరాల మధ్య వలసలు పెరిగాయి.ఈ పెరుగుదలకు, ఆ



సమయంలో జరిగిన సిరియా యుద్ధం ప్రధాన కారణం అని చెప్పొచ్చు.

ప్రపంచవ్యాప్తంగా జరిగిన యుద్ధాలు, ఘర్షణల వల్ల కూడా వలసలు పెరిగాయి. ఇరాక్, యెమెన్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, దక్షిణ సూడాన్ దేశాలే అందుకు ఉదాహరణలు.2017 చివర్లో మిలిటరీ అణిచివేత కారణంగా మయన్మార్ నుంచి రొహింగ్యాలు బంగ్లాదేశ్‌కు పెద్దఎత్తున వలస వెళ్లారు.2018లో కొత్తగా నిర్వాసితులైనవారిలో ఎక్కువ మంది ఇథియోపియా ప్రజలు ఉన్నారు. 2018లో ఇథియోపియాలో 2018లో చోటుచేసుకున్న మత ఘర్షణల కారణంగా 15లక్షల ఇథియోపియన్లు వలస వెళ్లారు.

# రాజధానికి వ్యతిరేకం కాదు

## బాధ్యులపై చర్యలు తీసుకొంటాం : సీఎస్

- ఆ పేరుతో జరిగిన అక్రమాలకు వ్యతిరేకం
- బాబు మాయా నగరం పైనే మా అభ్యంతరం
- మీడియా ప్రతినిధులతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- మంత్రి బొత్స యధాలాపంగా అన్న మాటలపై ఏవేవో కథనాలు
- రాజధాని పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ కొనసాగుతుంది

**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, రాజధాని నగరం పేరుతో జరిగిన అక్రమాలపై, చంద్రబాబు మాయా నగరంపైనే తమ అభ్యంతరమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణంపై మున్సిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ యధాలాపంగా అన్న మాటలపై మీడియాలో అనేక కథనాలు వచ్చాయన్నారు. రాజధాని పేరుతో సాగిన అక్రమాలన్నింటిపై దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. అభివ ృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు, అనంతపురం నుంచి నెల్లూరు వరకు అందరికీ సమాన అవకాశాలు, ఉద్యోగాలు కల్పించడం ద్వారా సాంఘిక అసమానతలు లేకుండా చేయడానికి వికేంద్రీకరణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

సచివాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాజధాని నిర్మాణంలో గత ప్రభుత్వం అనేక తప్పిదాలకు పాల్పడిందని, ఇన్ సైడర్ ట్రేడింగ్, బలవంతపు భూసేకరణ, నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయన్నారు. రాజధానికి సంబంధించి గుంటూరు, నూజివీడు వంటి పేర్లను ఉద్దేశ పూర్వకంగా లీకులిచ్చిన గత ప్రభుత్వం.. మరోవైపు ప్రస్తుత రాజధాని ప్రాంతాల్లో పెద్దఎత్తున భూములు కొనుగోలు చేసిందన్నారు. 2014 జూన్ 2వ తేదీన రాజధాని ప్రకటించే నాటికి టీడీపీ నేతలు ఇప్పుడున్న రాజధాని ప్రాంతంలో భారీగా భూములు కొనుగోలు చేశారన్నారు. 391 చదరపు కిలోమీటర్లలో రాజధాని నిర్మాణానికి సంబంధించిన డిజైనింగ్‌ను జురాంగ్ సురానా సంస్థకు తొలుత అప్పగించిన టీడీపీ ప్రభుత్వం తర్వాత దాన్ని 217 ఎకరాలకు కుదించడం ద్వారా వారి బినామీలకు మేలు చేసిందన్నారు.

**రాజధాని స్కాంపై విచారణ తప్పదు**

చంద్రబాబు వియ్యంకుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జగ్గయ్యపేట సమీపంలో ఎకరం లక్ష రూపాయలు చొప్పున 400 ఎకరాలు కొనుగోలు చేశారని, అది ఇప్పుడు రూ.50 లక్షలు.. రూ.60 లక్షలు ధర పలుకుతోందని బుగ్గన అన్నారు. చివరకు డీ పట్టా భూములకు సంబంధించిన చట్టాలను మార్చి వాళ్లే భూములు కొనుగోలు చేశారని వివరించారు. శివరామకృష్ణ కమిటీ కొత్త రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలని సూచించిన విషయాన్ని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని, కృష్ణా పరీవాహక ప్రాంతం రాజధానికి అనుకూలం కాదని ఆ కమిటీ చెప్పినా టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

ఇలాంటి అవకతవకలపై తమ ప్రభుత్వం పూర్తిగా సమీక్ష చేయాలని నిర్ణయించిందన్నారు. రాజధాని స్కాంపై విచారణ జరిపించి, ఆ నివేదిక అందాక ఏం చేయాలన్నది అప్పుడు ఆలోచిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని అధికారికంగానే చెబుతున్నామన్నారు. భూములు ఎవరికి కేటాయించారు.. వాటి అసలు యజమానులు ఎవరు.. బినామీలు ఎవరు.. తదితర అన్ని విషయాలు విచారణలో తేలుతుందన్నారు. ఇందులో ఎవరి ప్రమేయమున్నా ఉపేక్షించేది లేదని స్పష్టీకరించారు. లాండ్ పూలింగ్ పేరుతో టీడీపీ నేతలు పెద్ద వ్యాపారానికి తెరతీశారని, వాళ్లు ప్రకటించిన రాజధాని ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులకు ఎకరా రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు అమ్మగా.. ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రం ఎకరా నాలుగు కోట్ల రూపాయలకు విక్రయించారని ఆయన వివరించారు.

**ఈ ప్రభుత్వం ఆ తప్పులు చేయదు**



గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయాలనుకోవడం లేదని బుగ్గన స్పష్టం చేశారు. న్యూయార్క్ కంటే రెట్టింపు, ముంబయి కంటే నాలుగు రెట్లు, సింగపూర్ కంటే ఆరు రెట్లున్న నగరాన్ని కట్టాలనుకున్నారా అంటూ.. ఆయిల్ బావులుంటేనే ఇలాంటివి సాధ్యమన్నారు. రాజధాని నిర్మాణం, నవరత్నాల వంటి భారీ పథకాలకు కేటాయింపులు ఎలా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. రూ.40 వేల కోట్లు అవసరమని, కేంద్రం రాష్ట్రానికి సాయం చేయాల్సి ఉందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని అడుగడుగునా కేంద్రం ప్రశ్నించినందునే నిధులు రావడానికి ఆలస్యం అవుతోందని చెప్పారు. దుబారా, అవినీతిని తగ్గించడం ద్వారా నవరత్నాలను సమర్థవంతంగా అమలు చేస్తామని బుగ్గన వివరించారు.

**పీపీఏలను రద్దు చేస్తామనలేదు**

ప్రైవేట్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పీపీఏ) రద్దు చేస్తామని తాము చెప్పలేదని, వాటిపై సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని చెప్పామని బుగ్గన అన్నారు. జపాన్ ప్రభుత్వ రాయబార కార్యాలయం వాళ్ల వ్యాపారం కోసం లేఖ రాసిందని, అయితే తమ ప్రభుత్వం ఇక్కడి ప్రజల కోసం నిర?యం తీసుకుంటోందన్నారు. అనంతపురం జిల్లాలోని కియా కార్ల పరిశ్రమలో 82 శాతం మంది స్థానికులే ఉన్నారని ఆ కంపెనీ ప్రతినిధులు చెప్పారని బుగ్గన తెలిపారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం వల్ల కంపెనీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. రూ.1600 కోట్లు పట్టిసీమకు వెచ్చించే బదులు ఆ డబ్బు పోలవరం నిర్మాణానికి ఉపయోగించి ఉంటే బావుండేదన్నారు.

రానున్న రెండు నెలల్లో పోలవరం పనులు చేయడానికి వీలుకాదని, ఆ లోగా టెండర్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. గత ఐదేళ్లలో ఇసుక అమ్మకాల్లో చాలా అక్రమాలు సాగాయని, ఇప్పుడు నో లాస్ నో ప్రాఫిట్ పాలసీలో భాగంగా ఏపీఎండీసీ ఆధ్వర్యంలో కొత్త విధానం తీసుకొస్తున్నామని బుగ్గన చెప్పారు. కొత్త పరిశ్రమల స్థాపన, వాణిజ్యాన్ని పెంచుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం ద్వారా లోటును భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంతో సంప్రదింపులు కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు.

(మొదటిపేజీ తరువాయి)

ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమగ్ర వివరాలను సేకరించాలని ఆదేశాలు ఇచ్చామని, ఆలయాల్లో అన్యమతస్తులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయాల పవిత్రత కాపాడటమే లక్ష్యంగా అవసరమైతే నివాస గృహాల్లో ఆకస్మిత తనిఖీలు కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బస్సు టికెట్లలో అన్యమత ప్రచార ఘటనలు జరగడం బాధాకరమని, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఇలాంటివి జరుగకుండా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. మరోవైపు అన్నమాచార్యుల తాళపత్ర గ్రంధాలను సమాజానికి ఉపయోగపడేలా తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు తిరుమల మ్యూజియం సేవలను మరింత మెరుగ్గా అందించడంపై చర్చించామని ఆయన తెలిపారు. ఇక ఢిల్లీలోని శ్రీవారి ఆలయంలో రూ.5కోట్ల కుంభకోణంపై సీఎస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సెప్టెంబర్ 30 నుంచి జరగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనపై కూడా టీటీడీ అధికారులతో చర్చించారు. అంతకు ముందు ఆయన స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## పోలవరం ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయాలి : జీవీఎల్

**పోలవరం :** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల గ్రామాల్లో పర్యటించామని బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సరిగ్గా ఇవ్వలేదని నిర్వాసితులు చెప్పారని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. పీపీఏ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్ట్ పురోగతి, నిర్వాసితుల సమస్యలపై ఆరా తీశామన్నారు. రివర్స్ టెండరింగ్, కొత్త కాంట్రాక్టర్లను నియమించడం కేంద్ర, రాష్ట్రాల బాధ్యత అని గుర్తుచేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలు రాష్ట్రానికే అప్పగించామని, దానిలో జోక్యం చేసుకునే పరిస్థితి లేదని చెప్పారు. అవినీతి, అక్రమాలు ఎవరో చేశారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని, దుబారా అయిన వ్యయానికి ఎవరు బాధ్యులో తేలాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయాలని, తమ పార్టీ ఏ కాంట్రాక్టర్‌కు వత్తాసు పలకదని జీవీఎల్ తెలిపారు.

## రాజధాని తరలిస్తే సహించం



**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** రాజధాని అమరావతిని కదిలించాలని చూస్తే సహించేదిలేదని గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. తుళ్ళూరులో తాడికొండ, పెదకూరపాడు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ విజయవాడ-గుంటూరు నగరాల మధ్య 1951 రాజధాని ఏర్పాటు చేయాలని మొదటి సారిగా స్వాగతించింది సీపీఐ అని స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం రాజధాని అమరావతిపై పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందని అన్నారు. రాజధాని తరలింపు యోచన వెంటనే విరమించుకోవాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాజధాని అమరావతిలో నిరుపేదలకు పంపిణీ చేస్తున్న రూ. 2500 పింఛన్ల స్థానంలో రూ.9వేలు చొప్పున ఇవ్వాలని భూములు ఇచ్చిన రైతులుకీ కౌలు ఇవ్వాలి. నిరుపేదలకు ఇళ్లస్థలాలూ మంజూరు చేయాలి అన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పచ్చల సాంబశివరావు, కె. రాంబాబు, గుంటుపిల్లి వెంకటేశ్వరరావు, ఎస్. విజయ్, కంచర్లకాశియ్య, రమణారెడ్డి, ముప్పాళ్ల శివశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ



**న్యూఢిల్లీ :** నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఉపఎన్నికలకు నోటిఫికేషన్ ఆదివారం విడుదలైంది. ఛత్తీస్‌గఢ్, కేరళ, త్రిపుర, ఉత్తర్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఉప ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్ 23న నాలుగురాష్ట్రాల్లో ఉపఎన్నికలు నిర్వహించనున్నారు. దంతెవాడ (ఛత్తీస్‌గఢ్), పాల (కేరళ), బాదర్‌ఘాట్ (త్రిపుర), హమీర్‌పూర్ (ఉత్తరప్రదేశ్) అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. అయితే తెలంగాణలోని హుజూర్‌నగర్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడలేదు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి రాజీనామాతో హుజూర్‌నగర్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రండి: ఎంపీ విజయసాయిరెడ్డి

**ఢిల్లీ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్‌ను ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రావాలని ముఖ్యమంత్రి వైఎస్



జగన్‌మోహన్‌రెడ్డి తరపున ఆహ్వానించారు. అదే విధంగా ఆహ్వాన లేఖను ఆయనకు అందజేశారు. కాగా ముఖ్యమంత్రి జగన్ ఆహ్వానంపై ఎన్‌కే సింగ్ సానుకూలంగా స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తానని పేర్కొనట్లు విజయసాయరెడ్డి మీడియాకు తెలిపారు. అంతకు ముందు కేంద్ర ఆహారశుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి హరి సిమ్రత్ కౌర్ను విజయసాయి రెడ్డి కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంత పురం జిల్లాలో ఆహారశుద్ధి పరిశ్రమలు నెలకొల్పాలని వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటలు ఉన్న నేపథ్యంలో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని హరి సిమ్రత్ కౌర్‌కు విజ్ఞప్తి చేశారు. మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్‌తో భేటీ అయిన విజయసాయి రెడ్డి అనంతపురం జిల్లాకు పశుగ్రాసం పంపాలని వినతి పత్రం అందజేశారు. జిల్లాలో వర్షాలు లేక తీవ్ర కరువు ఏర్పడిందని, పశువులను కబేళాలకు తరలించాల్సిన పరిస్థితి వస్తోందని.. కేంద్రం సత్వరమే స్పందించి జిల్లాకు రెండు నెలలకు సరిపడ పశుగ్రాసం పంపించాలని తోమార్‌ను కోరారు.

## ఆసుపత్రిపాలైన బీజేపీ నేత.. మురళీమనోహర్ జోషి

**న్యూఢిల్లీ :** బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఆసుపత్రి పాలయ్యారు. కాన్పూర్ లోని తన నివాసంలో ఉండగా ఈ మధ్యాహ్నం ఆయన అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు కాన్పూర్ లోని రీజెన్సీ ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. వయో నిబంధన కారణంగా ఇటీవలి ఎన్నికలకు దూరంగా ఉన్న మురళీ మనోహర్ జోషి బీజేపీ వ్యవస్థాపకుల్లో ఒకరు. గతంలో పార్టీ జాతీయ అధ్యక్షుడిగానూ వ్యవహరించారు.

## అదే సీఎం వైఎస్ జగన్ ఆశయం : అవంతి శ్రీనివాస్

**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యతో పాటు క్రీడలకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని క్రీడల మంత్రి



అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాడ్మింటన్ ప్రపంచ చాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన పీవీ సింధుకు ప్రభుత్వం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం తరపున ఒక తెలుగమ్మాయిగా సింధు తొలిసారి ప్రపంచ చాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించడం గర్వకారణమన్నారు.

## వీళ్లు రిపేర్ చేస్తే తూటా దూసుకుపోవాల్సిందే..

ఆమె

**యు**ద్ధరంగంలో తుపాకీ పట్టిన మహిళలను మీరు చూసుండొచ్చు. కానీ, సైనికుల తుపాకులకు మరమ్మతులు చేసే మహిళలను మీరెప్పుడూ చూసి ఉండరు. మగవారి పనిగా భావించే ఈ వృత్తిని చేపట్టిన నలుగురు నేపాల్ మహిళల గురించి తెలుసుకుందాం. నేపాల్ సైన్యంలో తుపాకులకు మరమ్మతు చేసేవారిలో మహిళలు నలుగురే నలుగురు. లీలా కాప్లే, హిమా పోఖ్రాల్, అస్మితా ఆచార్య, కుస్ కుమారి థాపా.

ఈ ఉద్యోగానికి నిబద్ధత చాలా అవసరం. నేపాల్ సైన్యంలో తుపాకులకు మరమ్మతుచేసేవారిలో నేను మొదటి మహిళను అయినందుకు గర్వపడుతున్నా. ఆర్మీలో తప్ప మరెక్కడా నేర్చుకోలేని పని ఇది. ఈ ఉద్యోగంలో నిబద్ధత చాలా అవసరం. ఎందుకంటే తుపాకీతో కాల్చినప్పుడు తూటా కచ్చితంగా గురిపెట్టిన చోటే తగలాలి" అని లీలా కాప్లే చెప్పారు. పురుషులు యుద్ధభూమిలో పోరాడుతున్నపుడు మహిళలు తుపాకులను ఎందుకు మరమ్మతు చేయకూడదని అనిపించడంతో తాను కూడా పురుషులతో సమానంగా పనిచేయాలని ఈ వృత్తిని ఎంచుకొన్నానని కుస్ కుమారి థాపా తెలిపారు. ఈ వృత్తిలోకి మహిళలను తీసుకోవడాన్ని నేపాల్ సైన్యం తొమ్మిదేళ్ల కిందట మొదలుపెట్టింది. సైన్యంలో శిక్షణ ప్రారంభంలో, ఈ తుపాకులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవాలనే ఆసక్తి చాలా ఉండేదని హిమా పోఖ్రాల్ చెప్పారు. తాను పనిచేసేందుకు ఆయుధ నిర్వహణ విభాగాన్ని ఎంచుకున్నానని తెలిపారు. ఈ వృత్తిలో



ఉన్న విదేశీ మహిళలను చూసి తాను కూడా గన్‌స్మిత్ కావాలనుకున్నానని అస్మితా ఆచార్య చెప్పారు. "సైన్యంలో పనిచేసే మహిళలు చాలా మందే ఉన్నారు. కానీ తుపాకులకు మరమ్మతులు చేసే మహిళలు నలుగురే ఉన్నారు. వారిలో నేనొకరిని కావడం చాలా సంతోషంగా ఉంది. పురుషుల వృత్తిగా పరిగణించే ఈ పనిని నేను కూడా చేయగలగడం గర్వంగా అనిపిస్తోంది" అని ఆమె సంతోషం వ్యక్తంచేశారు.

## ప్రపంచ చాంపియన్‌షిప్ విజేతగా పీవీ సింధు

**రాజధాని వార్తలు, బాసిల్ :** కోట్లాది భారతీయుల గుండె గొంతుకను ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ధ్వనింపజేసిన సింధూరనాదమిది... పదహారణాల అచ్చమైన మన తెలుగమ్మాయి సాధించిన అద్భుతమిది... దేశం మొత్తాన్ని గర్వించేలా చేసిన క్షణమిది. వయసు కేవలం 24 ఏళ్లు... కానీ పూసర్ల వెంకట సింధు చరిత్ర సృష్టించింది. వరల్డ్ చాంపియన్ షిప్ ఆరంభంనుంచి ఆఖరు దశకు చేరే వరకు ఎందరో స్టార్లు తలవంచి నిష్క్రమించిన చోట... సింధు మాత్రం ఉవ్వెత్తున ఎగిసింది. వరుసగా మూడుసార్లు ఫైనల్‌కు చేరిన ఈ హైదరాబాదీ అమ్మాయి.. స్వర్ణం ముచ్చటను తీర్చుకుంది.

ఫలితంగా నాలుగు దశాబ్దాలుగా ఊరించిన పసిడి కల నెరవేరింది. భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని ఘనతను అందుకున్నారు సింధు. గతంలో పాల్గొన్న ఐదు ప్రపంచ చాంపియన్‌షిప్‌లలో నాలుగు పతకాలు గెల్చుకున్న తెలుగు తేజం.. ఈసారి మాత్రం పసిడి సాధించే వరకూ వదల్లేదు. ఆదివారం జరిగిన ఫైనల్లో వరల్డ్ ఐదో ర్యాంకర్ సింధు.. ప్రపంచ నాలుగో ర్యాంకర్ నొజోమి ఒకుహారా (జపాన్)పై గెలిచి జగజ్జేతగా అవతరించారు. వరుస సెట్లలో అలవోకగా సాగిన పోరులో సింధు 21-7, 21-7 తేడాతో గెలిచి చాంపియన్ కలను నెరవేర్చుకున్నారు. తొలి నుంచి ఒకుహరా అంచనాలకు అందకుండా సింధు ఏకపక్షంగా ఆటను కొనసాగించారు. సుదీర్ఘమైన ర్యాలీలు, అద్భుతమైన స్మాష్‌లతో పాటు అంతకుమించి సొగసైన రిటర్న్ షాట్లతో సింధు అలరించారు.

**లెక్క సరిపోయింది..**

2017 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఒకుహారాతో జరిగిన ఫైనల్ పోరులో ఓటమి పాలైన సింధు అందుకు ప్రతీకారం తీర్చుకున్నారు. ఈ గెలుపుతో ఒకుహారా లెక్కను సరిచేశారు. ఒకుహారా ఆటపై మంచి హోంవర్క్ చేసి వచ్చిన సింధు దానిని కోర్టులో అమలు చేశారు. ఆరంభం నుంచి దూకుడును ప్రదర్శించిన సింధు.. ప్రతీ పాయింట్ కోసం శ్రమించారు. ఎలాగైన స్వర్ణం సాధించాలనే కసితో సింధు ఆట తీరు సాగింది. మరొకవైపు ఫైనల్ ఫోబియాకు చెక్ పెట్టాలనే ఏకైక లక్ష్యమే సింధుకు స్వర్ణాన్ని తెచ్చిపెట్టింది.

## స్థానికులకే ఉద్యోగావకాశాలు : మంత్రి గౌతమ్‌రెడ్డి

**రాజధాని వార్తలు, నెల్లూరు :** నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చెప్పారు. జిల్లాను పరిశ్రమల ఖిల్లాగా మార్చడమే కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన కోసం ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే అంశంపై దర్గామిట్టలోని జెడ్పీ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం రాష్ట్రానికి అదృష్టమన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమల స్థాపనలో ఎలాంటి విజన్‌లేకుండా పనిచేసిందని ఆరోపించారు. గడిచిన ఐదేళ్ల పరిపాలనలో, ల్యాండ్ పాలసీలోనూ విఫలం అయిందన్నారు. అన్ని శాఖలతో పాటు ఏపీఐఐసీ శాఖ తరుపున టీడీపీ ప్రభుత్వం అప్పు చేసిందన్నారు. ఈ అప్పును ఆ శాఖ ద్వారా ఉద్యోగాల కల్పన, పరిశ్రమల స్థాపన కోసం కాకుండా పసుపు-కుంకుమ వంటి పథకాలకు డైవర్ట్ చేసిందన్నారు.

గత ప్రభుత్వ చర్యల ఫలితంగా ప్రస్తుతం మనమందరం ఆ భారాన్ని మోయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వం ఒక పారిశ్రామిక వేత్తకు ఎకరా రూ.12లక్షలకు, పక్కనే మరో పారిశ్రామికవేత్తకు రూ.33 లక్షలకు అప్పగించిందన్నారు. ఇలాంటి తేడాలు గమనిస్తే పారిశ్రామికవేత్తలు ఎందుకు ముందుకు వస్తారన్నారు. **అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన పాలసీ తెస్తున్నామన్నారు.** పారిశ్రామికవేత్తలను అంబాని, అదాని, బిల్‌గేట్స్‌లాగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లాలో ఏపీఐఐసీ వద్ద 26,688 ఎకరాల భూములు ఉండగా, 16,597 ఎకరాలు పారిశ్రామికవేత్తలకు ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో 1275 కంపెనీలు పరిశ్రమలు పెట్టాయన్నారు. ఇంకా 12వేల ఎకరాలకు పైగా భూమి అందుబాటులో ఉందన్నారు. పరిశ్రమల స్థాపనకు యువకులు ముందుకురావాలని కోరారు.

**పరిశ్రమ అంటే మాప్రాంతానికి తెలియదు**

ఉదయగిరి ప్రాంతంలో పరిశ్రమ అంటే ఏమిటో కూడా తెలియదని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. తమది మెట్టప్రాంతమన్నారు. బాగా వెనుకబడిన ప్రాంతమన్నారు. నీటి సౌకర్యం లేక పంటలు పండడం లేదని తెలిపారు. తమ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టే పనైతే తానొక్కడినే 30వేల ఎకరాల భూములు ఇప్పిస్తానన్నారు. ఇకనైనా తమ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు.

**భూములు మావి...ఉద్యోగాలు మావి కావు**

సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ పరిశ్రమలకు ఇచ్చిన భూములన్ని మావేనని తెలిపారు. అయితే ఉద్యోగాలు మాత్రం మావి కాదన్నారు. మంచి గాలిని మేము పరిశ్రమల వారికి అందజేస్తే వారు మాకు కలుషిత, దుర్గంధంతో కూడిన గాలిని ఇస్తున్నారని తెలిపారు. నాయుడుపేటలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన బహిరంగ సభలో తాను వినతి పత్రం అందజేస్తే అందుకు అనుగుణంగా స్థానికులకే 75 శాతం ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సీఎం బహిరంగంగా ప్రకటించాడన్నారు. ఇకనైనా అందుకనుగుణంగా స్థానిక యువతకు ఉద్యోగాలు పరిశ్రమల్లో ఇవ్వాలన్నారు. అలాగే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. తడ ఐటీఐలో 10 ఎకరాల భూమి ఉందని ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

**దుగరాజపట్నం ఓడరేవును అభివృద్ధి చేయాలి**

తమ ప్రాంతంలో ఉండే దుగరాజపట్నం ఓడరేవును అభివృద్ధి చేసే ప్రాజెక్టు కేంద్రప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ అన్నారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిని నియమించి కేంద్రం వద్దకు పంపి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. దుగరాజపట్నంను అభివృద్ధి చేయడం ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. తమ ప్రాంతాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇవ్వాలని కోరారు.

**నీటి వసతి, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలి: పారిశ్రామికవేత్తలు**

పలువురు పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ నాయుడుపేట, మేనకూరుసెజ్, అత్తివరం పరిశ్రమల ఏరియాలో పరిశ్రమలకు నీటి వసతి లేదన్నారు. పరిశ్రమలను విస్తరించడానికి తెలుగు గంగ ద్వారా నీటిని కేటాయిస్తూ గతంలో ఇచ్చిన జీఓను అమలు చేయాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల కోసం వేసిన పైపులైన్లు, రోడ్లు, తదితర నిర్మాణ పనుల్లో అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయని ఆరోపించారు. కృష్ణపట్నంపోర్టు పరిసర ప్రాంతాల్లోని ఆయిల్ పరిశ్రమల యజమానులు మాట్లాడుతూ తమకు విద్యుత్తు సమస్య తీవ్రంగా ఉందన్నారు. రవీంద్రరెడ్డి అనే వ్యక్తి మాట్లాడుతూ తాను సిలికా పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు 25 ఎకరాలు కేటాయించాలని కలెక్టర్, వీఆర్వో, తహసీల్దార్ చుట్టూ నేటికి తిరుగుతున్నాన్నారు. తనకు భూములు కేటాయిస్తే 200 మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. అయినా స్పందన లేదని తెలిపారు. మరికొంతమంది మందుల పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో పొల్యూషన్ వల్ల ఇక అక్కడ పరిశ్రమలు విస్తరించేందుకు వీలులేదన్నారు. అందువల్ల నెల్లూరులో విస్తరించేందుకు మంచి అవకాశం ఉందని తెలిపారు. అయితే ఇందుకు తమకు రాయితీలు కల్పించాలని కోరారు. ఇందుకు మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సమాధానమిస్తూ కృష్ణపోర్టు పరిశ్రమల యజమానులకు విద్యుత్తు ఇచ్చేందుకు అదనపు కండక్టర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మేనకూరు, నాయుడుపేట ప్రాంతాల్లోని సెజ్‌లకు జాతీయరహదారిని లింక్ చేస్తూ త్వరలోనే రోడ్లు నిర్మిస్తామన్నారు. తెలుగుగంగ నీటిని పరిశ్రమలకు కేటాయిస్తామన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వచ్చే సోమవారం మళ్లీ సమీక్షిస్తానని తెలిపారు. పరిశ్రమలకు దరఖాస్తు చేసుకున్న వారికి 21 రోజుల్లోగా అనుమతులు ఇస్తామన్నారు. పరిశ్రమల వారికి ఎలాంటి ఇబ్బందులు రానీయబోమని తెలిపారు. జిల్లాను అటు చెన్నై, ఇటు బెంగళూరు కారిడార్‌లకు అనుసంధానంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణ మంజూరు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్దార్థజైన్, ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌భార్గవ, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

**బాహుబలి, సైరానరసింహారెడ్డిలాగా సీఎం, ఐటీ మంత్రి**

బాహుబలి, సైరా నరసింహారెడ్డి సినిమాల పట్ల భారీ అంచనాలు ఉన్నట్టే యువకులైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డిపై ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయని ఏపీఐఐసీ చైర్మన్ రోజా పేర్కొన్నారు. ఆ అంచనాలకు తగిన విధంగానే ప్రజలకు మంచి సేవలు అందించేందుకు పని చేస్తున్నారన్నారు. ఒక్క దరఖాస్తు ద్వారానే పరిశ్రమలకు కావాల్సిన అన్ని రకాల అనుమతులు ఇస్తున్నారన్నారు. జిల్లాలో



మేనకూరు సెజ్, నాయుడుపేట, అత్తివరం, తదితర 11 రకాల పరిశ్రమల పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 8 థర్మల్ కేంద్రాలను స్థాపిస్తే వాటిలో 5 ప్రాజెక్టులకే 4823 ఎకరాలు కేటాయించామన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

పరిశ్రమలు స్థాపించేందుకు ఉత్సాహం టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో వర్షాలే పడలేదని జలవనరుల శాఖామంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాలు కురిసినట్టే పరిశ్రమలు స్థాపించేందుకు అనేక మంది ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. ఇక్కడ రహస్యాలు ఉండవన్నారు. తమది పారదర్శక ప్రభుత్వమని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నీటిని అందుబాటులోకి తెస్తామన్నారు. శ్రీశైలం నుంచి నెల్లూరుకు నీటిని తీసుకురావడంలో విఫలమయ్యామని ఆరోపణలు చేస్తున్న జిల్లా టీడీపీ నాయకులు కళ్లుతెరిచి చూడాలన్నారు. ఒక్క రోజులోనే సోమశిలకు 2.4 టీఎంసీల నీరు చేరుతున్నాయని తెలిపారు. సీఎం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పారన్నారు. అందరం కలిసి కష్టపడి జిల్లాను పారిశ్రామిక రంగంలో అగ్రస్థానంలో ఉంచుదామని తెలిపారు.

## సీఎం జగన్ మంచి పరిపాలన అందిస్తున్నారు

**రాజధాని వార్తలు, కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో తిరుగులేని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి మంచి పరిపాలన అందిస్తున్నారని బీజేపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ కొనియాడారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో రాజధాని ఒకే ప్రాంతంలో ఉండటం వల్ల మిగతా ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. రాజధాని ప్రాంతంలో అభివ ృద్ధి జరిగి ఉంటే మంగళగిరిలో నారా లోకేష్ ఓడిపోయే వారు కాదన్నారు. రాజధాని ప్రాంతం రైతులు వైఎస్ జగన్‌కు ఓటు వేశారని తెలిపారు. కర్నూలు జిల్లాలో రాజధాని ప్రకటిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

## పేదింటి కల.. సాకారం




- బెజవాడలో లక్ష
- వచ్చే ఐదేళ్లలో నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం
- వెయ్యి ఎకరాల స్థలం అవసరం
- జీ౦3 పద్ధతిలో ఎకరానికి వంద ఇళ్ల చొప్పున నిర్మాణం
- రూ. వెయ్యి కోట్లతో ప్రాథమిక అంచనా

**రాజధాని వార్తలు, విజయవాడ :** వచ్చే ఉగాది నాటికి పేదింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసే 25లక్షల ఇళ్లలో లక్ష ఇళ్లు విజయవాడ నగరానికి కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ లక్ష ఇళ్లు నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేస్తున్నారు. కాగా నగరంలో ఇప్పటికే సుమారు 1.25లక్షల మంది పేదలు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

**వెయ్యి ఎకరాల స్థలం సేకరణ..**

విజయవాడలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యపడదు కాబట్టి ఇళ్లనే నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా జీ౦3 పద్ధతిలో ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారు. వెయ్యి ఎకరాలు స్థలాన్ని సేకరించాలని నిర్ణయించారు. ఒక్కొక్క ఎకరంలోనూ జీ౦3 పద్ధతిలో 100 ఇళ్లు నిర్మిస్తారు. ఈ లెక్కన వెయ్యి ఎకరాల్లోనూ లక్ష ఇళ్లు నిర్మాణం జరుగుతుంది.

**నగర పరిసర ప్రాంతాల్లో..**

అయితే నగరంలో వెయ్యి ఎకరాలు సేకరణ సాధ్యపడదు. ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో సేకరించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రామవరప్పాడు, జూపూడి, అంబాపురం, జక్కంపూడి, నున్న, గొల్లపూడి తదితర గ్రామాల్లో అన్వేషిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఉంటే వాటిని గుర్తించి.. అక్కడ ఇళ్ల నిర్మాణం చేపడతారు. లేకపోతే రైతుల నుంచి కొనుగోలు చేయాలని భావిస్తున్నారు.

**రూ.వెయ్యి కోట్లు వ్యయం..**

ప్రస్తుతం విజయవాడ చుట్టు పక్కల గ్రామాల్లో కనీసం రూ.కోటి పెట్టందే ఒక ఎకరా పొలం లభించదు. అందువల్ల వెయ్యి ఎకరాలు కొనుగోలు చేయాలంటే కనీసం వెయ్యి కోట్లు అవుతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. అయితే అసైన్డ్, ప్రభుత్వ భూములు, నిరుపయోగంగా ఉన్న పారిశ్రామిక భూములను కూడా తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. స్థల సేకరణకు సంబంధించి ఇప్పటికే అధికారులు మూడు సమావేశాలు నిర్వహించి, భూముల లభ్యత గురించి చర్చించారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699

**షాప్స్**

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

అరుణోదయ
హెచ్.పి.గ్యాస్ ఏజన్సీ
హుస్సేన్ కట్ట వద్ద,
పాత మంగళగిరి,
9848111905

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

రాజధాని వార్తలు ప్రకటనల కొరకు సంప్రదించండి
అమరావతి : 94406 62699
మంగళగిరి : 98480 89624
విజయవాడ : 92461 69069
గుంటూరు : 90302 98283

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘంలిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

**హోటల్స్**

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హోమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్
రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**హస్పటల్స్**

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
7893187172

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్:0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

రాజధాని వార్తలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల పుస్తకం రానుంది.
-9440662699

చినకాకాని
ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**యూనివర్సిటీ**

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

# మఠం భూములు స్వాహా

**తిరుమలేశుని కైంకర్యాల కోసం దాతలు హథీరాంజీ మఠానికి కానుకగా సమర్పించిన భూములను భూ రాబందులు తన్నుకుపోయాయి. ఒకప్పుడు మఠం అధీనంలో వేలాది ఎకరాల భూములు ఉండేవి. అవి ప్రస్తుతం వందల ఎకరాలకు చేరుకున్నాయి. కొంతమంది బడా బాబులు లీజు పేరుతో ఈ భూములను తీసుకుని వేల కోట్లకు ఇతరులకు అమ్మేశారు. మిగిలిన భూములను గత ఐదేళ్ల కాలంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గుర్తించి కబ్జా చేశారు. అపార్టుమెంట్లు నిర్మించారు.**



**రాజధాని వార్తలు, తిరుపతి :** కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీవేంకటేశ్వరస్వామికి పరమభక్తుడు హథీరాంజీ బాబా కొన్ని దశాబ్దాల క్రితమే శ్రీవారి సేవలో తరించారు. టీటీడీ ఏర్పాటుకాక ముందే హథీరాంజీ మఠం ఆధ్వర్యంలోనే శ్రీవారి కైంకర్యాలు జరిగేవి. హథీరాం జీ మఠం ద్వారా నైవేద్యాలు శ్రీవారికి సమర్పించిన తర్వాతనే మిగిలిన కైంకర్యాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో కూడా ఇదే తంతు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో ధూపదీప నైవేద్యాలు, ఇతర మౌలిక సౌకర్యాల కల్పన కోసం గతంలో తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో వేల ఎకరాల భూములను దాతలు కానుకగా సమర్పించారు. కొన్నివేల కోట్ల విలువ చేసే ఈ భూములు హారతి కర్పూరంలా కరిగిపోయాయి.

- జిల్లాలో హథీరాంజీ మఠం భూములు సుమారు 1,628.71 ఎకరాలు ఉన్నట్టు ప్రాథమిక అంచనా
- లీజుకు ఇచ్చినవి 463.17 ఎకరాలు
- న్యాయస్థానంలో పలు వ్యాజ్యాలలో ఉన్నవి 326.17 ఎకరాలు
- ఆక్రమణకు గురైనవి 446.75 ఎకరాలు
- ప్రస్తుతం మఠం ఆధీనంలో ఉన్నవి 154.17 ఎకరాలు

**మఠం భూముల ఆక్రమణలో తెలుగుతమ్ముళ్లదే హవా**

గత ఐదేళ్లలో సుమారు 500 ఎకరాలకు పైగా తెలుగు తమ్ముళ్లు హథీరాంజీ భూములను ఆక్రమించుకుని పెద్దపెద్ద భవనాలు నిర్మించారు. ఇందులో తిరుపతి చెందిన పలువురు టీడీపీ బడా నాయకులు ఉన్నారు. సాక్షాత్తు తిరుపతి మాజీ ఎమ్మెల్యే సైతం 7 ఎకరాల మఠం భూములను ఆక్రమించుకుని బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం మఠం భూముల విషయంలో తెలుగు తమ్ముళ్లకు వత్తాసు పాడుతూ వచ్చింది. దేవదాయ, ధర్మాదాయ శాఖ సైతం మఠం భూముల విషయంలో పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో గత పది సంవత్సరాల్లో వేల ఎకరాల మఠం భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయి. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని పద్మావతీ నగర్, తిరుచానూరు, ముత్యాలరెడ్డిపల్లి, బైరాగిపట్టెడ వంటి ప్రాంతాల్లోని మఠం భూములు రెండు మూడు చేతులు మారినట్టు సమాచారం.

# టీడీపీ హయాంలోనే ఆ టికెట్ల ముద్రణ

**తిరుమల బస్సుల్లో అన్యమత ప్రచార ప్రకటనలపై విచారణ**
**దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్**



తిరుమల ఆర్టీసీ బస్ టికెట్లపై అన్యమత ప్రకటనల ముద్రణ వ్యవహారంపై తక్షణ విచారణకు ఆదేశించినట్టు దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఆ టికెట్లు టీడీపీ హయాంలోనే ముద్రించినట్టు తేలిందని.. ఎన్నికలకు ముందు ఆ టెండర్లను చంద్రబాబు ప్రభుత్వం కట్టబెట్టినట్టు వెల్లడవుతోందని పేర్కొన్నారు. నెల్లూరు డిపోలో ఉండాల్సిన ఆ టికెట్లు తిరుపతి డిపోకు వెళ్లినట్టుగా అధికారులు గుర్తించారని.. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని వివరించారు. మతపరంగా రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా దాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రతిపక్షం, సంబంధిత వ్యక్తులు సర్వశక్తులూ ఒడ్డుతున్నారని మంత్రి ఆరోపించారు. దురుద్దేశపూర్వక ప్రచారం ద్వారా శ్రీవారి భక్తుల మనసులను గాయపరిచి, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కొన్ని టీవీ చానళ్లు, వ్యక్తులు ఈ వ్యవహారాన్ని రాజేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మతపరమైన అంశాల్లో ప్రభుత్వానికి లేని దురుద్దేశాలను అంటగట్టి విష ప్రచారానికి పాల్పడుతున్న మీడియా సంస్థలు, వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

## ఏపీ ఎన్ఆర్టీ గా చైర్మన్‌గా మేడపాటి వెంకట్



శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీ ఎన్ఆర్టీ సీఈఓ భవాని శంకర్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఏపీ ఎన్ఆర్టీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన మేడపాటి వెంకట్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కన్వీనర్ బి హెచ్ ఇలియాస్ బాషా, గల్ఫ్ దేశాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు సోషల్ మీడియా ద్వారా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టర్లు కావలేను, సంప్రదించండి ఫోన్ : 9440662699, 7680994755**

## మహిళా కమిషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్‌గా వాసిరెడ్డి పద్మ (కేబినేట్ హోదా) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోమవారం 26-08-19 తేదీన సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ తాడేపల్లిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, పాల్గొనన్నారు. కడప వైసీపీ నగర మహిళ అధ్యక్షురాలు తెలుగుపులి వెంకటసుబ్బమ్మ వాసిరెడ్డి పద్మకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



ఇండియన్ యునియన్ ముస్లిం లీగ్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం ఎమ్మెల్యేలకు సన్మానం చేశారు. ఇటీవల ఎన్నికైన వైయస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్ ను సత్కరించిన ఐయుయంఎల్ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్



ఇండియన్ యునియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం ఎమ్మెల్యేలకు సన్మానం చేశారు. ఇటీవల వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యేగా ఎన్నికై డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంజద్ భాషాను రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్ అభినందించారు.

## కళ్లం హరనాథ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ స్కిల్ డెవలప్‌మెంట్

**రాజధాని వార్తలు,గుంటూరు :** కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆరంభించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యం అవసరం. అపుడెపుడో తయారు చేసిన సిలబస్ లను చదివే పిల్లలకు చదువు ఒకటే సరిపోదు చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉద్యోగం కి అవసరం అని ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యాన్ని చేరుకోవాలంటే జిల్లా స్థాయిలో డీఎస్డీఓలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటికే 25 లోక్ సభ నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుపై కసరత్తు జరుగుతోందని.. అవి కొలిక్కి వచ్చాక విద్యార్థలను ప్రోత్సహించడం జరుగుతుంది



అజేయా కలాం పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాదించగలం. నా జీవితమే ఉదాహరణ గా తీస్కోమని విద్యార్థులకు కళ్ళం హరనాథ్ రెడ్డి సందేశము ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఎండి, సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ తాడేపల్లిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో అన్ని జిల్లాల స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణకార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని విద్యార్థులతో పేర్కొన్నారు. డా.ఉమ శంకర్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కి మరియు ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపాల్ డా.బి.ఎస్.బి.రెడ్డి కళాశాల నేపథ్యం కళాశాల విజయాలను ఇతర అంశాలను అతిథులకు పరిచయం చేసారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కొరకు కళ్ళం కళాశాల ను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

– కిరణ్ కుమార్ గుంటూరు

## ఘనంగా డా.శ్రీనివాస్ రెడ్డి సన్మానం

**రాజధాని వార్తలు,గుంటూరు :** డా.శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ బృందానికి సుపరిచితమే. ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకమే కాకుండా వారిని ప్రోత్సహించడంలో ఆచార్య శ్రీనివాస్ రెడ్డి తీరే వేరు. చాలా సహజంగా వుండే ఆయన



వ్యక్తిత్వం ఎంతో మందికి ఆదర్శం. ఐతే శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ఒక మైలురాయిని అధిరోహించారు ఇండియా బుక్ ఆ రికార్డ్స్ లో ఆయన పేరును నమోదు చేయగలిగారు. ఇది ఎలా సాధ్యం అంటె ఆచార్య శ్రీనివాస్ రెడ్డి మూడు వందల కు పైగా దినపత్రికలలో వ్యాసాలను రాయడం గొప్ప విషయం అనే చెప్పాలి.ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ అజేయా కళ్ళం చేతులు మీదుగా ఆ అవార్డును అందుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లోనే పెద్ద బాల శిక్ష అనే పుస్తకాన్ని అజేయా కళ్ళం, కళ్ళం హారనాథ్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది.ఆచార్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ , కష్టపడే తత్వం మాత్రమే ముందుకు తీసుకెళ్తాయి అని కళ్ళం హారనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

– కిరణ్ కుమార్ గుంటూరు

## ఎపిఎస్ఎస్‌డిసి నైపుణ్య శిక్షణ

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అనేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తోంది. స్వర్ణకారులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎపిఎస్ఎస్‌డిసి చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ఈనెల 18న విజయవాడ నుంచి 30మంది స్వర్ణకారులను మూడు రోజుల శిక్షణ కోసం గుజరాత్ రాష్ట్రం డైమండ్ ఇనిస్టిట్యూట్ కి




పంపడం జరిగింది. శిక్షణలో భాగంగా స్వర్ణకారులకు డైమండ్ కంటింగ్, డైమండ్స్ గ్రేడింగ్, ఐడెంటిఫికేషన్ ఆఫ్ డిఫెక్టివ్ డైమండ్స్ విభాగాల్లో సూరత్ డైమండ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ హితేష్ వర్మ ఆధ్వర్యంలోని ట్రైనర్లు శిక్షణ ఇవ్వడంతోపాటు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. మేనేజర్ మహేందర్, కృష్ణా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

– కిరణ్ కుమార్ గుంటూరు

## సోషల్ మీడియా



రాజధాని అమరావతి ప్రాంతం వరద ముంపుకు గురి కావటంతో రాజధాని నిర్మాణానికి ఇది అనువైన ప్రదేశమా అనే చర్చ మొదలైంది. "ఎవరి రాజధాని అమరావతి" ఇక్కడ ఉటంకిస్తాను. "ముందు అనుకూలతను అధ్యయనం చెయ్యకుం డానే, సర్వే చేయకు ండానే రాజధాని స్థలాన్ని నిర్ధారణ చేసిన ప్రాంతంగా అమరావతి చరిత్రకెక్కింది."దాని ఫలితమే రాజధాని ప్రాంతం ముంపుకు గురి కావటం. రాజధాని నిర్మాణానికి సరైన ప్రాంతం ఏది, వికేంద్రీకృత పరిపాలన దిశగా, దీరకాలిక రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణానికి అనువైన ప్రదేశం నగర విస్తృతి మొదలైన అంశాలను గురించి పూర్తి స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శివరామకృష్ణన్ కమిటీ ఈ అంశాలనే ఉటంకిస్తూ అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తూ కమిటీ నివేదికను సమర్పిం చడం జరిగింది. దురదృష్టం వారి సిఫార్సులను ఆనాటి ప్రభుత్వం ఖాతరు చేయలేదు.

# 'జ్యోతి ప్రజ్వలన' రాజకీయం

- 'జ్యోతి ప్రజ్వలన'పై సీఎం రమేశ్‌కు గట్టి కౌంటర్
- సీఎం వైఎస్ జగన్‌పై బీజేపీ ఎంపీ దుష్ప్రచారం
- తిప్పికొట్టిన నెటిజన్లు.. కౌంటర్ ఇచ్చిన కడప రత్నాకర్

**రాజధాని వార్తలు, అమరావతి :** అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డల్లాస్‌లో తెలుగు కమ్యూనిటీ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని.. ప్రవాస తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగించిన



ఎన్ఆర్ఐ రత్నాకర్

సంగతి తెలిసిందే. అయితే, ఈ సభలో జ్యోతి ప్రజల్వన చేయడానికి నిరాకరించి.. హిందువులను కించపరిచారంటూ బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ట్విటర్ వేదికగా దుష్ప్రచారానికి ఒడిగట్టారు. ఇటీవలే టీడీపీ నుంచి బీజేపీలో చేరిన ఆయన ట్విటర్‌లో చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. జ్యోతి ప్రజ్వలన విషయమై ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా సీఎం రమేశ్, బీజేపీ శ్రేణులు చేసిన ట్వీట్లపై సోషల్ మీడియాలో నెటిజన్లు మండిపడుతున్నారు.

**సీఎం రమేశ్ అజ్ఞానంతో, హిందువులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే దురుద్దేశంతో ఈ ఆరోపణలు చేశారని నెటిజన్లు అంటున్నారు.** నిజానికి అమెరికాలోని స్టేడియంలలో జ్యోతి ప్రజ్వలన లాంటిది చేయనివ్వరని, అగ్నిప్రమాదాలు జరిగే అవకాశముండటంతో స్టేడియం లోపల లైటర్ కానీ, అగ్గిపెట్టెను కానీ వాడటానికి సెక్యూరిటీ సిబ్బంది అనుమతించబోరని, అయినా, మైదానంలోకి ప్రవేశించే ముందే సీఎం వైఎస్ జగన్‌కు వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారని, వారి నుంచి హారతి తీసుకొని, బొట్టు పెట్టుకొని ఆయన స్టేడియంలోకి ప్రవేశించారని నెటిజన్లు స్పష్టం చేస్తున్నారు. గతంలోనూ పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ జ్యోతి ప్రజ్వలన చేసిన ఫొటోలు, వీడియోలు పోస్టు చేసి.. సీఎం రమేశ్ దుష్ప్రచారాన్ని బట్టబయలు చేస్తున్నారు.

**సీఎం రమేశ్‌కు కౌంటర్**

సీఎం రమేశ్ ఆరోపణలపై వైఎస్సార్‌సీపీ ఎన్నారై వింగ్ అధ్యక్షుడు కడప రత్నాకర్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. అమెరికాలోని స్టేడియంల లోపల జ్యోతి వెలిగించడానికి అక్కడి భద్రతా సిబ్బంది అనుమతివ్వలేదని, స్టేడియం లోపల ఎలాంటి నిప్పు వెలిగించరాదని కఠిన నిబంధనలు ఉన్నాయని ఆయన తెలిపారు. అందుకే స్టేడియంలో వేదిక మీద ఉన్న ఎలక్ట్రికల్ క్యాండిల్స్ వెలిగిస్తున్నట్లు చంద్రబాబులా వైఎస్ జగన్ యాక్టింగ్ చేయలేదని వివరించారు. అందుకే స్టేడియం లోపలికి వెళ్లేముందే సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక పూజలు చేసి లోపలికి వచ్చారని తెలిపారు. కానీ కావాలని బీజేపీ, టీడీపీ నేతలు ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భక్తి, మతం ముసుగులో రాజకీయాల కోసం మాఫియా ముఠాలు చెలరేగుతున్నాయని, వీరిని అరికట్టకపోతే మతాన్ని భ్రష్టుపట్టిస్తారని ఆయన మండిపడ్డారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)- ఫార్మా కనెక్ట్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరిశ్రమలు, ఫార్మా కాలేజీలను సమన్వయం చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ముందుకు వచ్చింది. ఈమేరకు బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని విజయవాడ క్లబ్ లో 'ఇండస్ట్రీ, అకడమియా కనెక్ట్ ఇన్ ఫార్మాస్యూటికల్ లైఫ్ సైన్సెస్ సెక్టార్' పేరుతో సదస్సు నిర్వహించింది. ఈ సదస్సును ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డి, సంస్థ ఎండి, సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్, ఏపీ ఫార్మా కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు ఏవీబీ రెడ్డి, హెల్త్ సైన్సెస్ అడ్వైజర్ జేఎన్టీయూ కాకినాడ డాక్టర్ దండమూడి ప్రసాద్ తోపాటు ఈఎల్ఐఎక్స్ గ్లోబల్ మెంబర్ డాక్టర్ లంక శ్రీనివాస్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఎల్ఎస్ఎస్ఎస్‌డిసి) సహకారంతో పీజీ, డిగ్రీ విద్యార్థులతోపాటు ఇంటర్, ఐటిఐ, పదవతరగతి చదివిన నిరుద్యోగ యువతకు ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో 1) ప్రొడక్షన్స్ కెమిస్ట్ విత్ మెషీన్ ఆపరేటర్, 2) ల్యాబ్ అసిస్టెంట్ విత్ క్వాలిటీ కంట్రోల్, 3) స్టోర్ అసిస్టెంట్ విత్ స్టోర్ సూపర్ వైజర్, 4) మెడికల్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ విభాగాల్లో శిక్షణ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో 1) డ్రగ్ సేఫ్టీ అసోసియేట్, 2) క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్, 3) మెడికల్ కోడింగ్ స్పెషలిస్ట్, 4) ఫారిన్ ఫార్మసీ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్ ఫర్ సర్టన్ కంట్రీస్ లాంటి విభాగాల్లోనూ రాబోయే రోజుల్లో శిక్షణ ఇవ్వాలని ఎపిఎస్ఎస్‌డిసి ప్రణాళిక సిద్ధం చేసింది.

ఈ సందర్భంగా ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ చల్లా మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అనేక రకాల నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. ఇప్పుడు ఫార్మా రంగంలోని



యువతకు కూడా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఎపిఎస్ఎస్‌డిసి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఫార్మా రంగంలోని యువత ప్రస్తుతం చదువు పూర్తి చేసుకున్నవారిలో 5శాతం మాత్రమే మంచి ఉద్యోగాలు పొందగలుతున్నారని.. మిగతా వారంతా పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలు లేక ఉద్యోగాలు పొందలేక పోతున్నారని చెప్పారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. అంతేకాకుండా పరిశ్రమల్లో స్థానిక యువతకు 75శాతం ఉద్యోగాలు కల్పించేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ లక్ష్యమని చల్లా మధుసూధన్ రెడ్డి అన్నారు. ఫార్మా రంగంలో శిక్షణ ఇవ్వడానికి ఆరంగంలోని పరిశ్రమల సహకారం కూడా అవసరమని.. ఫార్మా ప్రతినిధులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన చెప్పారు.

అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి ఎండి, సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్ మాట్లాడుతూ... ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, అకడమిక్ విభాగం, సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ ను సమన్వయం చేసుకుంటూ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఫార్మా సంస్థల ప్రతినిధులు, ఫార్మా కాలేజీలు, ట్రైనింగ్ పార్ట్ నర్స్ తో చర్చించామన్నారు. ఫార్మా సంస్థల సహకారంతో పలు ఫార్మా కాలేజీల్లో ల్యాబ్ లు ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా 10వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దీనికి ఫార్మా సంస్థల సహకారం అవసమరని.. శిక్షణలో ఎలాంటి సిలబస్ ఉండాలన్న సూచనలు చేస్తే వాటికి అనుగుణంగా తాము శిక్షణ ఇస్తామని అర్జా శ్రీకాంత్ అన్నారు.

అనంతరం ఫార్మా కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 1500 ఫార్మా పరిశ్రమలు ఉన్నాయనన్నారు. ఈ పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన నైపుణ్య శిక్షణను యువతకు ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై చర్చించేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతానికి విశాఖలో మాత్రమే ఫార్మా పరిశ్రమలు ఉన్నాయని.. మిగతా ప్రాంతాల్లోనూ ఫార్మా పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే కొత్త పాలసీ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. పరిశ్రమలు, అకడమియా మధ్య సమన్వయం చేసి ఎపిఎస్ఎస్‌డిసి ద్వారా ఎంపిక చేసిన జాబ్ రోల్స్ లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి చెప్పారు.

అనంతరం ఈ సదస్సుకు హాజరైన ఫార్మా రంగం ప్రతినిధులు, పలు ఫార్మా కాలేజీల అధిపతులు, ప్రిన్సిపాల్స్ ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ ఇండస్ట్రీ సీనియర్ అధికారులు ట్రైనింగ్ పార్టనర్స్ తో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఫార్మా పరిశ్రమల్లో ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి, ఎలాంటి శిక్షణ అవసరం అన్న విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హనుమనాయక్, జనరల్ మేనేజర్ సందీప్ తోపాటు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు జిల్లాల స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com